



# నాలుగు గోడల మధ్య...

పెద్దింటి జయలక్ష్మి

హరిశ్చంద్ర కటకటాల వెనక్కొళ్ళి వారం రోజులు గడిచినాయి. ఆగదిలో అతనూ, మరో వృద్ధుడూ మాత్రమే ఉన్నారు ప్రస్తుతానికి ఆ వృద్ధుని పేరు కోటయ్య. అక్కడో తోడు దొరకటం. ఇద్దరికీ ఏదో పట్టుకొమ్మ చిక్కినట్టుగా అవ్యక్తమైన అదో మనో తృప్తి! వారం రోజుల పరిచయంతో, ఇద్దరూ కాస్త సన్నిహితులయ్యారు. మాటల కందని భావనలతో, చేతలతో ఆ రెండు మనసులూ ఆ సంగతిని గ్రహించాయి. కానీ, అసలు విషయం ఇంకా మాట్లాడుకోలేదు. అదే—తను కెందుకీ శిక్ష — అజన్మ కారాగారశిక్ష పడిందన్న విషయం!

ఇప్పటికి ఇద్దరూ చాలా మంచి వాళ్ళలాగానే కనబడుతున్నారు. దయాదాక్షిణ్యాలు అభివ్యక్తం చేసుకుంటున్నారు. అణిగి మణిగి ఉన్నారు.

కానీ . . గతంలో ఒక దుర్దినంలో ఒక అఘాయిత్యానికి సిద్ధమైన వారికి ఈ ఏనం ఇదో శిక్ష.

అఘాయిత్యం జరగటానికి కారణాలు ఎన్నో ఉంటాయి. కానీ దాని పతాక ఘట్టం హత్యలో అంత మవుతుంది. ఆ నాలుగు గోడల మధ్యకు వెళ్ళిన తరవాత వీళ్ళా ఆ పని చేశారు అన్నట్టుగా ఆగ పడతారు. వాళ్ళ కోపావేశాలు వెళ్ళబుచ్చటానికి అక్కడ సంఘటనలు లేవు. ఆ మనుషులూ ఉండరు. కాలక్రమేణా అవి చల్లారి పోవలసిందే. ఇంకా రోజులు గడుస్తుంటే చేసిన తప్పుకి పశ్చాత్తప్తులై, అదను దొరికినప్పుడల్లా కూర్చుని ఏడుస్తుంటారు!

శాపమో, వరమో గానీ, కోటయ్య అక్కడ చిరకాల వాస్తవ్యుడు. యాంత్రికంగా మారిన అతని ఈ జీవితం అతని కిదివరకు లేని సుగుణాలను తెచ్చిపెట్టాయి. ఆ వేడి నెత్తురు చల్లారి ఎప్పుడూ లేని ఓరిమి నతనికి తెచ్చిపెట్టింది ఆ గదిలోనే కూర్చుని ఎదురులేకుండా ఆలోచించి,ఆలోచించి ఇప్పుడో జ్ఞానిఅయి పోయాడు కోటయ్య. జైలు శిక్ష కూడా ఆనందంగానే అను భవిస్తున్నాడు. ఖైదీలందరికీ అతను పెద్దగా, కోటయ్యతాతగా జీవిస్తున్నాడు.

హరిశ్చంద్ర వచ్చిన దగ్గరనుంచీ అతనెందుకు జైలు శిక్ష అనుభవిస్తున్నాడో తెలుసుకోవాలని ఉంది. హరిశ్చంద్ర మితి మీరిన మౌనం కోటయ్య ఆత్రతని మరింత పెంచసాగింది. అతనికి ఆకలి దప్పులు లేవు. ఎందుకూ త్వరపడడు. ఎప్పుడూ రెండు చేతులని తలక్రింద పెట్టుకుని పడుకుని, దూలాలు చూస్తుంటాడు. అతనికన్నుల్లో నిర్వేదం. చూపుల్లో నిర్లిప్తం. గుండెలో అగ్ని గోళాలు ప్రజ్వలయ్యే ఉనికి. అప్పుడే— వచ్చిన ఒక వారం రోజులకే పశ్చాత్తాపంతో రగిలిపోతున్న వాడిలా అగపిస్తాడు. పగలంతా ఇలా గడిపి ప్రతి రాత్రి మౌనంగా రోదించి గానీ పడుకోడు.

'ఏంటి హరిబాబూ, ఇనయు మేటుకోటి చెప్పవు. నీలో నీవట్టా మదనపడి పోతుండవు.' అని రెండు మూడుసార్లు అడిగేశాడు కోటయ్య.

కానీ, హరిశ్చంద్ర మూగవానిలా ఉండిపోయాడు.

ఆ రోజు మరీ విపరీతంగా మనోభారా న్ననుభవిస్తుంటే, కోటయ్య అతన్ని చూడలేక పోయాడు.

'ఎందు కివాళ మరీ ఇంతగా నిలవలేకపోతున్నాడు' అనుకున్నాడు మనసులో.

హరిశ్చంద్రకు మరీ దగ్గరగా జరుగుతూ అతని భుజం మీద చేయి వేశాడు కోటయ్య.


తల వంచి మొహాన్ని చేతుల్లో దాచుకున్న హరిశ్చంద్ర ఆ స్పర్శకు పులకించి తలెత్తి చూశాడు.

తనకు దగ్గరగా కోటయ్య వలా చూడగానే, అతనికి దుఃఖం పెల్లుబికి వచ్చింది. ఎర్రబడ్డ అతని కళ్ళలోకి చూస్తూ 'చెప్పు హరిబాబూ. బాధ చెప్పుకుంటే హృదయంలో బరువు తగ్గుతది. దొరబాబు నాగున్నావు. గౌరవమైన కుటుంబంలో పుట్టిన నీకు, ఈ సిచ్చ ఎందుకు పడ్డదబ్బా?' అని అడిగాడు కోటయ్య.

'సరిగ్గా ఆరు నెలల క్రితం ఇదే రోజు లన ఒక ఘోరం చేశాను తాతా. అదంతా గుర్తు కొస్తాంది. నాకు దుఃఖం పొంగుకొస్తాంది' అంటూ మొహం దాచుకున్నాడు హరిబాబు!

'ఏం చేశావు హరిబాబూ!?'

'నా భార్యను చంపేశాను తాతా' అని భోరు మన్నాడు హరిశ్చంద్ర.




'ఏంటీ? కట్టుకున్న భార్యనే? ఏం తప్పు చేసి నాది దొరా?' తప్పు ఆమెది కాదు, నీదే అయ్యుంటుంది అని రూఢి చేస్తున్నట్టుంది కోటయ్య ప్రశ్న.

ఆమె చేసింది తప్పు కాదు. ఏనాటికి నూరు పాళ్ళూ ఒప్పే. కానీ . . .కానీ ... కళ్ళు మూసుకు పోయి, మళ్ళా దిద్దుకోలేని తప్పు నేనే చేశాను. ఈ గదిలో పెట్టి మూసి పెట్టటం ఒక శిక్ష కాదు. నా మనసే నాకు తీరని శిక్ష వేస్తాంది. మనశ్శాంతి లోపించి నిలవలేక పోతున్నాను. తాతా. నాకు మతి చలించి జరిగినది మర్చి పోగలిగినా బాగుండును. నీకు తెలిస్తే ఈ నరకం నుండి తప్పించుకునే తరణోపాయం ఏదన్నా చెప్పు తాతా. లేదన్నా ఎక్కడన్నా ఒక చిటికెడు విషం దొరుకుతుందేమో చూడు— హాయిగా చచ్చి పోతాను, కోటయ్య చేతులు పట్టుకున్నాడు హరిశ్చంద్ర. కోటయ్య మందహాసం చేశాడు.

చచ్చిపోతే సుఖపడినట్టే హరిబాబూ. కానీ, మనలాటోళ్ళంతా చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం అనుభవించొద్దూ. అసలింతకీ నీ భార్యను ఎందుకు హత్య చేశావయ్యా?'

'వింటావా తాతా? నిర్జీవంగా చూస్తూ అడిగాడు హరిశ్చంద్ర.

ఆసక్తిగా చూశాడు కోటయ్య. హరిశ్చంద్ర చెప్పటం మొదలు పెట్టాడు.

నా భార్య సౌజన్య ఎన్నో కోరికలతో, ఎంతో ఆశతోనే కాపురానికి వచ్చి ఉంటుంది. బహుశా నన్నామె ప్రేమించినంతగా నే నామెను ప్రేమించి ఉండకపోవచ్చును. పతి పనీ నా ఆశ ఆసక్తిని కనుగొని చేసేది. నన్ను తన శాయశక్తులా తృప్తి పరచాలనే చూసేది. ఆమె కోరిన మేరకు ఆమెను నేను సుఖ పెట్టానో లేదో నాకు తెలిసేది కాదు. అయినా తన అసంతృప్తిని ఆమె నా ముందు వెల్లడి చేసేదికాదు. భర్తతత్త్వ మెరిగి మసలాలని అనుకునేది అనుకులది కాబోలు. చాలా నెమ్మదిగా ఉండేది. బయటి కెళ్ళి నేను ఇంట్లోకి రాగానే అప్పుడే ప్రాణం పోసుకున్న దానిలా ఆమె వదనం కళకళలాడిపోయేది. నేనే ఆమె ప్రాణంగా ఒక్క ఏడాది కాలం జీవితం గడిపింది సౌజన్య. కానీ . . . .ఆ తరవాత . . . బరువుగా నిట్టూరుస్తూ ఆగాడు హరిశ్చంద్ర.

'ఏం బాబూ అలాటి భార్య నీకు నచ్చలేదా?

'కాదు తాతా. నేనే ఆమెకు నచ్చకుండా పోయాను. నా మీద ఆమెకు అనుమాన బీజం పడింది. ఆమె కెవరో ఏదో చెప్పారట. దానితో, కొన్ని లక్షణాలు చేసిన రోగిష్టి దానిలా మారిపోయింది. అదివరకటి చైతన్యం ఆమెలో నశించటం గమనించి ఎందుకలా ఉన్నావని అడిగాను. జవాబు చెప్పలేదు. మరలా నేను ఏది అడగలేదు. భార్య అలా ఉన్నప్పుడు ఒక్కసారి అడిగి వదిలేయకుండా రెట్టించి అడిగి కారణం తెలుసుకోకపోవటం నా తప్పు కావచ్చు. కానీ అది నాకు తెలియలేదు. ఇంటికొస్తే సౌజన్య ముఖాన్ని చూసి చిరాకు పడేవాణ్ణి. దూరదూరంగా ఉంటున్న ఆమెను విర్ల

ఆక్షం చేసే వాణ్ణి మనోభారంతో కునిగిపోయే దానికి ఎలాంటి స్వాంతనా ఇవ్వలేకపోయాను. ఆటుగంటున్నపుడు ప్రబద్దలకటానికి సిద్ధంగాయే గుండెను చిక్కబట్టుకుని సౌజన్య ఎంత ఆరాట పడిందో — నా కా వూహకూడా రాలేదప్పుడు. రోజూ సౌజన్య ఏడుస్తుంది. ఆ విషయం మాత్రం ఎర్రబడి ఉబ్బరించిన ఆమె కనుల చెమెథ చూసి కూడా. ఎన్నో రోజులు వూరుకున్నాను ఎందుకని అడ అడిగితే ఏమంటుందో? దానికి కారణం నేనేనంటుం దేమో! నా మనసు అంతరాళాలలో ఏదో గిల్టీ కాన్షస్‌లా కానీ ఏది చేయటానికీ మనసనేది స్పదించాలి కదా. నా మనసుకే స్పందన రాలేదు. సౌజన్యని దగ్గరకు తీసుకుని ఓదార్చి బుజ్జ గించాలనిపించేది కాదు. కానీ, ఇంట్లో వాతావరణం ఏదో ఇబ్బంది కరంగా ఉండేది. చూసి చూసి ఒక నాడు అడిగాను ఎందుకు రోజూ నువ్వు ఏడుస్తు న్నావని ఏ శక్తి నన్ను అలా అడిగించిందో నాకు తెలియదు. ఆ నాటు కాల మహిమకే వదిలేయాలి. ఆ రోజు చీలికలు పడ్డ సౌజన్యహృదయం బ్రద్దలై పోయింది. తన అనుమానాన్ని వ్యక్తం చేసేసింది. ఇన్నాళ్ళు నా ప్రవర్తన కూడా దాన్ని బుజావు చేసేసిందని చెప్పేసింది. కట్టుకున్న భార్య అన్యాళ్ళుగా మనోక్షోభకు గురవుతుంటే, వెంటనే తల్లడిల్లిపోకుండా, ఆలస్యంగా అడిగానులు. అక్కర లేనట్లు అడిగానుట. ఆత్రత కనబరచకుండా అడిగానుట. ఇవన్నీ సౌజన్య నాపై వేసిన నేరాలు.


సౌజన్య ముందు నేనేం మాట్లాడలేదు. ఆమె అలసిపోయి నోరు మూసుకుంది.

రోజులు గడుస్తున్నాయి. కానీ ఇద్దరి ధోర ణులూ మారలేదు. ఇంటికి పూర్తిగా రాకుండా ఉండలేను. సౌజన్య ఆ ధోరణి భరించలేకపోయే వాణ్ణి. నాలో ఏదో అసహనం రేగింది. ఒకరోజు మరీ మొండితనం చేసిన సౌజన్యను చేయి చేసు కున్నాను. ఆరోజు సౌజన్య వంట చేయలేదు. నేను బయట తినొచ్చాను. ఆమెను ఏదీ అడక్కుండానే హాయిగా పడుకుని నిద్రపోయిన రాక్షసుణ్ణి తాతా నేను. ఒక అమాయకురాలి ఉసురుపోసుకున్న నీచుణ్ణి! సౌజన్య మళ్ళా పుట్టి, నాకు భార్యగా వస్తే, ఈ నేరాలన్నిటికీ ఆమె కాళ్ళమీదపడి క్షమాపణ చెప్పుకోవాలని ఉంది. ఏ యే సందర్భాలలో ఆమెను నొప్పించానో, వాటన్నిటికీ ఇప్పుడామెను సంతోషపెట్టాలని అనిపిస్తోంది తాతా. కానీ, ఎలా? ఎలా? నా సౌజన్య మళ్ళా జన్మ ఎత్తుతుందాతుందా?' దుఃఖం అతని కంఠాన్ని పూడ్చేసింది.

హరిశ్చంద్రనే సూటిగా చూస్తూ కూర్చున్న కోటయ్య, 'ఎందుకు బాబూ, అంత మొండి వాడిగా ప్రవర్తించావు?' అని అడిగాడు.

'చిన్నతనంనుంచీ నే నంతే తాతా. ఏదైనా కొంతవరకు భరించగలను. ఆ తర్వాత నా అహం, ఆగ్రహం న న్నేదారికి తీసుకెళితే అ దారే. మంచి చెడుల ఆలోచనే లేదు.

'ఈ మంకుతనం నీ కెప్పుడు పోతుందిరా హరీ' అని, అప్పుడే అమ్మ ఆవేదన పడేది. నాన్న




కొట్టేవారు. దెబ్బలు తిన్న నాకు ఉక్రోషం పెరిగి, అమ్మ వద్దన్నదే చేసేవాణ్ణి. ఆమెను ఆవేదనలో ముంచి, వేడుక చూడటంలోనే తృప్తి పడేవాణ్ణి. మొండివాణ్ణి, మూర్ఖుణ్ణి. అన్నిటికీ ఇప్పుడు నా మనసనే చెరశాలలో బంధింపబడి, ఆత్మక్షోభే నా సహచరిగా అనుభవిస్తున్నాను. అమ్మను నేను సంతోషపెట్టకనే ఆమె కన్ను మూసింది. తల్లి ప్రాణాన్ని తిన్న పాపిని నేను. నా కీ శిక్ష చాలదు తాతా. డబ్బు— దానికితోడు నేనొక్కణ్ణి. నా ఇల్లాలికి అదుపాజ్ఞ లుండేవి కావు. నేను చేసే పనులే ఘనకార్యాలుగా తోచేవి నాకు. కాలేజీకి వెళ్ళినా, చదువుమీద అక్కర ఉండేది కాదు. పాసవటానికి కావలసిన మార్కులకోసమే తూచి తూచి చదివేవాణ్ణి. అలాగే గట్టెక్కాను. మా నాన్న నన్ను చూసి ఎంత చిటపటలాడినా, రక్తం పంచుకుని పుట్టినవాణ్ణి. అమ్మ ఆత్మ శాంతికోసమైనా, ఆయన తన పలుకుబడి ఉపయోగించి ఉద్యోగస్థుణ్ణి చేశారు. తన పరువు కాపాడేవిధంగా ఉద్యోగ ధర్మం నిర్వర్తించే బాధ్యత నాపై పెట్టారు. పెళ్ళి చేశారు. నాకో తోడు నేర్పాటుచేసి, ఆయన కన్ను మూశారు. ఇంక నేనో స్వేచ్ఛా జీవిననుకున్నాను. నాకు ఆంక్షలు విధించేవాళ్ళెవరూ లేరనుకున్నాను. ఇంట్లో ఉన్నంతవరకూ ఒక భార్యగా సౌజన్య నా మాటలు విని, నేను చెప్పినట్టే చేస్తుందనుకున్నాను. కానీ, నా వూహలు తారుమారయ్యాయి. సౌజన్య సౌజన్య మంతా ఎక్కడికి పోయిందో! నాకు మరో స్త్రీతో పరిచయం ఉందని విన్నదిట. నామీద అనుమానం మొలకెత్తింది. ఆ పరిచయం ఎలాటిదోనని అనేక వూహలతో ఆమె తపించి ఉంటుంది. అందుకే అనాటినుంచీ మనిషి మారిపోయింది. తాను విన్నది నిజమేనా అని చివరికి నన్ను

అడక్కుండా ఉండలేకపోయింది. నేను అవునన్లేదు, కాదన్లేదు. 'అబ్బబ్బ, నన్నెందుకిలా పీడిస్తున్నావ్ సౌజన్యా' అని అరిచాను. ఆ నా విసుగు ఆమె మనసు నెంతగా పీడించిందో! నా ప్రతి కదలిక, ప్రతి మాట, ఇంటినుంచి బయలుదేరే టైము, ఇల్లు చేరే టైము అన్నీ గమనించటం మొదలు పెట్టింది. అదో పరీక్ష నాకు! అదివరకులా మాట్లాడటం మానేసింది. నవ్వటం మానేసింది. యాంత్రికంగా రోజులు గడుస్తున్నాయి. మౌన వ్రతంతోనే నా సహనాన్ని పరీక్షించే సౌజన్య ఒక్కొక్కసారి వెర్రెత్తి పోయినదానిలా అరిచేది. అంతా నన్ను నిందించటమే. పిచ్చిగా ఏడ్చేది. 'ఇన్నాళ మీరా రిల్లు కదలటానికి వీల్లేదు' అని అడ్డం నిలిచేది.

నా మనసు మంచిదై ఉండి ఉంటే, ఆమె ఈ చేష్టలన్నిటినీ ఆమె ఆవేదనా భరిత హృదయ ప్రతీకలని అర్థం చేసుకునుండేవాణ్ణి. కాని.... తాతా....నేను పశువుని! సౌజన్య వెర్రితనం తారస్థాయి నందుకునే సమయాన, నా అసహనం కూడా అక్కడికే చేరుకునేది. కొట్టేవాణ్ణి. నిర్దాక్షిణ్యంగా ఇంట్లోంచి బయటికి వెళ్ళిపోయే వాణ్ణి. మరెప్పుడో నాకు తోచినప్పుడు వచ్చే వాణ్ణి.

రాను రాను మనసుల మధ్య దూరం పెరిగి సాగింది. కానీ ఒకటి—అది మగవాడి అహంకారానికి ఆగ్రిస్థాయిలా, నేనెంత కోపంగా, అన్యాయంగా ప్రవర్తించినా, బయటినుంచి ఇంటికి రాగానే సౌజన్యమాత్రం నన్ను గుర్తించాలి, ఒక భార్య భర్తకు చేసే సపర్యలు తను నాకూ చేయాలని ఎదురు చూసేవాణ్ణి. ఇది మనిషికి రావాల్సిన ఆలోచన కాదు తాతా! సౌజన్య ఉన్నచోటునుంచి కదిలేది కాదు. నేనొక శత్రువులాగను, ఇల్లా

బందిఖానాలాగను చూసేది. ఆమె మనసు అలా మారిపోవటానికి కారణం ఏమిటి, ఏమిటి అనే ఆలోచన మాత్రం చేసేవాణ్ణి కాదు. నేను చెప్పినట్టు ఆమె చేసి తీరాలని, బలవంతపెట్టి చేయించేవాణ్ణి. అలాంటి బలవంతపు పనులవల్ల మనిషిలో క్రోధం, జుగుప్సలాంటి భావాలే పెరుగుతాయని గ్రహించలేకపోయాను. భార్యాభర్తల అనుబంధం బానిస, యజమాని సంబంధంలా మారిపోయింది.

ఇంటికి రాగానే 'నీ పాడు మొహంతో నన్ను వేధిస్తున్నావ'ని అరిచేవాణ్ణే గానీ, ఆమెలో ఎంత వేదన ఇమిడి ఉందో అడిగేవాణ్ణి కాదు.

సౌజన్య రాను రాను హిస్టీరియా పేషెంట్ లా అయిపోయింది. కొన్నాళ్ళు ఎంత ముభావంగా గడిపేదో, అంత ఒక్కసారి వెళ్ళగక్కినట్టు ఒక్కనాడు నన్ను పట్టుకుని కేకలేసేది. ఆ తర్వాత కూర్చుని చిన్న పిల్లలా ఏడ్చేది. ఆమె అలా చేసినప్పుడు నేను పట్టించుకోకుండా తిరిగే వాణ్ణి. అనునయించి ఉంటే సౌజన్య కోలుకుని ఉండేదేమో కానీ, చేజారిపోయింది. ఆమె ఆరోగ్యం బాగా దెబ్బతింది. వండేది కానీ, రుచి ఉండేది కాదు. దాన్ని నేను తినే కావాలని పట్టుబట్టేది. నాకు నచ్చంది నేను తినలేను. కంచం తోసేసి లేచే వాణ్ణి. వెర్రెత్తినట్టు అరిచేది. చూసి చూసి ఒక్క దెబ్బ ఇచ్చి, ఇంట్లోంచి వెళ్ళిపోయేవాణ్ణి. తలనొప్పికి మందుకావాలని అడిగిం దొకసారి. తెచ్చాను. కానీ, వాడలేదు. పొగరనిపించింది నాకు. నేను చెప్పింది చేయటం మానేసింది. తాను చేసిందే నేను భరించాలని చేసేది. ఏమిటో మనిషి విచిత్రంగా మారిపోయింది. కానీ....కానీ....అలా సౌజన్య కావాలనే ప్రవర్తించిందేమో ననిపిస్తుంది ఇప్పుడు. కొన్నిసార్లు నేను కూడా ఆమెకనుగుణంగా ఉండాలని, ఆమె అసహాయతను తెలుసుకుని ఆమె పొరపాట్లని మన్నించే అవకాశం ఇవ్వాలనీ, తనమీద నాకు ప్రేమ ఉంటే అది బుజువుపరచుకోవాలని కాబోలు తాను, సౌజన్య అలా ప్రవర్తించిందేమో. కానీ, సౌజన్య పెట్టిన పరీక్షలో నేను పూర్తిగా ఓడిపోయాను. అందుకే, బ్రతుకంటే ఆమెకు విరక్తి పుట్టినట్టుంది.

"నేనంటే మీ కిష్టం లేదు. నామీద ప్రేమ లేదు. నేనెందుకు బ్రతకాలి? ఆత్మహత్య చేసుకుంటాను' అని అనటం మొదలుపెట్టింది.

ఆ మాటలకైనా తనవైపు మొగ్గుతానేమోనని ప్రయత్నం కాబోలు. విరక్తిగా బ్రతికేస్తోంది గానీ, ఆత్మహత్యకు మాత్రం పాల్పడలేదు. పాపం, సౌజన్య ప్రతిచోటా దెబ్బతింటూ వచ్చింది.

ఒక రోజు ఇంటికి బాగా ప్రొద్దుపోయాక వచ్చాను. అప్పటిదాకా తలుపులు తెరుచుకునే గుమ్మం దగ్గర శోకదేవతలా కూర్చుంది సౌజన్య.

'ఇదేమిటి?' అంటూ ముఖం చిట్లిస్తూ ఇంట్లోకి ప్రవేశించాను.

అంతే—తోక తొక్కిన తాచులా లేచింది. నా చొక్కా పట్టుకుని గుంజి, తనవైపు లాక్కుంది నన్ను. ఆమె కళ్ళల్లో నిప్పులు కణకణలాడుతున్నాయి.

'ఎవతె చెప్పండి. మిమ్మల్ని ఇంతసేపూ ఇంటికి పంపకుండా పట్టుక్కూర్చున్న ఆ రాక్షసి ఎవతె చెప్పండి. దాని పీక పిసికేస్తాను. దాన్ని చంపేస్తాను. దాని రక్తంతో హాయిగా జలకాలాడతాను. చెప్పండి' అంటూ గుంజసాగింది.

ఇంటికి వచ్చీ రాగానే, అలా ప్రవర్తించగానే నాకూ కోపం వచ్చేసింది. అందునా, ఎప్పుడూ లేంది ఆ రోజు మనసు నిస్సత్తువకు లోనై ఉంది.

'సౌజన్యా' అని అరుస్తూ ఆమె చేతిని విదిలించి కొట్టాను. కానీ, సౌజన్య ఆగలేదు. మళ్ళా చొక్కా పట్టి లాగింది. నా షర్టు చిరిగిందికూడా. సౌజన్యకు ఏదో ప్రకృతి శక్తి ఆవహించినట్టుంది. బలహీనంలోనూ బలం చూపుతూంది.

'ఎందు కరుస్తారు? దానికి లేకపోతే సిగ్గు మీకన్నా ఉండద్దూ. లేకపోతే చెప్పండి. ఇద్దర్నీ చంపేసి నా కసి తీర్చుకుంటాను. మీ రిద్దరూ చస్తే కానీ, నా నాకు సుఖం ఉండదు. చావండి, చావండి' అంటూ నన్ను కొట్టసాగింది.

భరించలేక ఒక్క తోపు తోశాను. అంత దూరం వెళ్ళి పడింది సౌజన్య. తన కన్యాయం జరిగిన ఒక స్త్రీగా, బలహీనమైపోయిన గుండె నింక భరించలేక నా మీద కెదురు తిరిగితే. నేను...నేను కండకావరం ఉన్న మగవాడిగా, మూర్ఖుడిగా ఆమె మీద లేడి మీద పడ్డ పులి లాగ పడ్డాను తాతా. నే నేమి చేశానో గ్రహించే లోపుగా అదివరకటి ఆగ్రహమంతా అణగారిపోయి, దైన్యం మరిపించే విధంగా నిర్జీవంగా నేల మీద పడి ఉంది సౌజన్య. సౌజన్యను నేనే పీక పిసికి చంపేశాను.

అంతా అయిపోయిన తరవాత ఉన్నట్టుండి నా వెన్ను జలదరించింది.

'సౌజన్యను నేను చంపేశాను. నేను హంతకుణ్ణి. నన్ను జైల్లో పెట్టేస్తారు. నా పరువు, ప్రతిష్ఠ లేం కాను? సౌజన్య పుట్టింటి వారి కేం చెప్పాలి? చుట్టు పక్కల వాళ్ళకి తెలిస్తే ఎలా?'ఒక్కసారి నన్ను భయం ఆవహించింది.

ఈ సంగ తెవరికీ తెలియకుండా చేయట మెలా? ఇంట్లో అటు ఇటు పచార్లు చేయ నారంభించాను. మధ్య మధ్య సౌజన్యను చూస్తున్నాను. ఒళ్ళంతా చెమటతో తడిసి పోయింది. మెరుపు లా ఒక ఆలోచన వచ్చింది. చుట్టు పక్కల అంతా నిద్రావస్థలో ఉన్నారు. అదే అదననుకున్నాను. ఇంటి వెనక పొదల మాటున ఒక గొయ్యి తవ్వాను. సౌజన్యని అక్కడ సమాధి చేసేశాను. ఆ రాత్రి ఇంట్లో ఉండలేక పోయాను. ఇంటికి తాళం పెట్టి, ఎక్కడెక్కడో తిరిగి, తెల్లవారుతుండగా ఇల్లు చేరాను. మనసు మనసులో లేదు. నువ్వు మనిషివి కాదని ఎత్తి పొడుస్తోంది మనసు. దాన్ని అదుపులో పెట్టలేక పోతున్నాను. ఏదో విరక్తి, నిస్సత్తువ, భయం. 'ఎందు కిలా చేశాను?' అనుకున్నాను చాలా సార్లు. జవాబు దొరకలేదు. నాలో నేను మగ్గిపోసాగాను.

చుట్టుపక్కల వాళ్ళకి సౌజన్య పుట్టింటికి వెళ్ళిందని చెప్పి రెణ్ణెల్లు గడిపేశాను. ఆ తరవాత ఆమె క్లబ్బు మెంబర్లతో 'పిక్నిక్' వెళ్ళిందని మామగారికి రాసి మరో రెణ్ణెల్లు గడిపేశాను. మరో నెల సెలవు పెట్టి నేనే ఆ ఊరునుంచి దూరంగా వెళ్ళాను. సౌజన్య చచ్చిపోయి ఆరు నెల్లు అయ్యాయి. ఇంటి వెనక సౌజన్య అలాగే ఆ సమాధిలో నే నామెకు తీసిన గోతిలో హాయిగా నిద్ర పోతూంది. అదో

పుస్తక ప్రపంచం మాస పత్రిక

ప్రత్యేకాకర్షణ:
యద్దనపూడి సులోచనారాణి సీరియల్
కలల కౌగిలి చదువుతున్నారా?

మే 8గ సంచికలోని ఇతర ఆకర్షణలు.
* పరస్పరం శీర్షికలో -
వాసిరెడ్డి సీతాదేవితో డా॥ సి. ఆనందారామం
* ఇల్లిందల సరస్వతీదేవి నవల ఈ చీకటి విడదేమి?
* S.P. బాలసుబ్రహ్మణ్యం బ్లోఅప్ * బాపు కార్టూన్లు
1/8 డెమ్మీ సైజు • 92 పేజీలు • రూ. 1.50

ఏజెన్సీ వివరాలకు:
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్ - 500003

పీడ కలగా భావించి నా రొటీన్‌లో నే వున్నాను.

ఒక రోజు మామగారు అనుకోకుండా దిగారు. ఇంట్లో కూతురు లేకపోవడం చూసి ఆశ్చర్య పోయారు. నా కేం చెప్పాలో అనుమానంనా మీద రాకుండా ఎలా చెప్పాలో నా కర్థం కాలేదు. నీళ్ళు నములు సాగాను. అర్థం లేకుండా నే నన్న మాటలు కొన్ని ఆయనకు నిలకడ నీయలేదు. చుట్టుపక్కల అడిగారు. మే మిద్దరం ఎప్పుడూ పోట్లాడుకునే వాళ్ళమని చెప్పారుట. క్లబ్బు గురించి చూశారు. సౌజన్యకు తెలిసిన ఏ క్లబ్ ఎంబరు లేదు. ఆయన కేదో అనుమానం వచ్చేసింది. పోలీసు రిపోర్టిచ్చారు. ఆ సంగతి నాకు తెలిసి పోయింది. సౌజన్యని హత్య చేయగానే నాలో లేచిన భయం మళ్ళా నన్ను చుట్టుకుంది. చెప్పకుండా ఎక్కడికో వెళ్ళి పోయాను. పరారై పోయాను. పోలీసులకు తెలిసిన తరవాత వాళ్ళు ఇంట్లో ప్రతి మూలా శోధించటం ప్రారంభించారు. ఎవ్వరికీ తెలియకుండా ఇంట్లో శవం బయట పోవటానికి వీల్లేదు. ఆ అనుమానంతోనే వాళ్ళు ఇల్లుని విడిచి వేరెక్కడా వెతక లేదు. చివరికి పాతి పెట్టి ఉన్న చోటు కనిపెట్టేశారు. వెంటనే వాళ్ళకు నా మీద అనుమానం రూఢి అయిపోయింది. నేనే ఆ పని చేశానని పోలీసు కుక్కల నుపయోగించారు. చివరి కెలాగో నన్ను పట్టుకుని ఇక్కడికి చేర్చారు. నేను జైల్లో పడ్డానని కాదు తాతా, నా సౌజన్యని హింసించానే అని కుమిలి పోతున్నాను. నన్ను అణువణువునా పొడిచి చంపినా వారికి పాపం రాదు. జీవితాంతం ఇలాగే కుమిలి చావమని, నాకు మరణశిక్ష కూడా విధించ లేదు. ప్రాణం ఒక్కసారే పోవటం కన్నా వేరే సుఖ మరొకటుండదు. ఎందు కిలా చేశారో అడుగు తాతా.'

హరిశ్చంద్ర ఆ మాటలని ముగించేసరికి కోటయ్య అతని పక్క నుంచి లేచి నుంచున్నాడు. అతనికి దూరంగా పోయి కూర్చున్నాడు. కోటయ్య మనసులో ఏం ఉందో తెలియదు గానీ, అత నొక్క మాట కూడా మాట్లాడలేదు. చాలా గంభీరంగా ఉన్నాడు.

కాసేపు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యమేలింది.

'తాతా' అన్నాడు హరిశ్చంద్ర నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ.

'ఏమి' అన్నట్టు కళ్ళతోనే చూశాడు కోటయ్య.

'ఇంక నువ్వు వస్తావా అడగనా తాతా? సౌజన్యని నేను హత్య చేయటం నువ్వు సమర్థిస్తావా?'

వెంటనే ఏమీ మాట్లాడలేదు కోటయ్య. ఏదో ఆలోచనలో ఉన్న వాడిలా కాసేపు మౌనంగానే ఉన్నాడు. ఆ తర్వాత, 'నీ భార్య అనుమానం అపోహ కాదా హరిబాబూ?' అన్నాడు.

''కాదు, తాతా. నిజం. సౌజన్య అనుమానం అక్కరాలా నిజం. ఉజ్వల అనే అమ్మాయితో నేను స్నేహంగా తిరిగేవాణ్ణి. కొన్నాళ్ళ స్నేహం తర్వాత ఆమెనే వివాహమాడా లనిపించింది. కట్టుకున్న భార్య కనబడకుండా పోయింది. ఆమెను విడిపించుకోవటానికి నానా హింసా పెట్టాను. కానీ జరిగింది వేరే తాతా. నేనేం చేయను?'

అతని మాటలు విని ఆశ్చర్యపోయాడు కోటయ్య. కానీ, కనబడనీయలేదు. 'ఉజ్వల ఏమైంది?' అని అడిగాడు.

'నాలాటి బుద్ధిహీనుడికి బుద్ధి గరిపి, మరో ధనికుణ్ణి పెళ్ళాడి, విదేశాలకు వెళ్ళిపోయింది.'

'మరి నీతో కలిసి ఎందుకు తిరిగిందట హరిబాబూ? మరో స్త్రీ బ్రతుకుని నాశనం చేస్తున్నానన్నైనా ఆమెకు తోచలేదా?'

నిర్లిప్తంగా నవ్వాడు హరిశ్చంద్ర. 'నాకే లేనప్పుడు ఆమె కెలా ఉంటుంది తాతా.

అది ఉట్టి స్నేహమేకానీ, ఆమెకు మరే భావమూ లేదట.

నేను మరింకేదైనా అనుకుంటే, దానికి తనేం చేయనేరదని తెగేసి చెప్పేసింది. మరో స్త్రీ జీవితాన్ని ధ్వంసం చేయటం కూడా తన కిష్టం లేదట. పెళ్ళయిన వాణ్ణి గనుక నన్ను నా భార్యకే వదిలేసిందట. ఇక ఇద్దరి దారులూ వేరని ఖచ్చితంగా చెప్పేసింది. ఇంక కనబడ దన్నది. పెళ్ళి చేసుకుంది. భర్తతో విదేశాలకు వెళ్ళిపోయింది తాతా.' హరిశ్చంద్రని ఒక్కసారి నిస్సత్తువ కమ్మేసింది.

'ఎంత తేలిగ్గా జీవితాన్ని బహిష్కరించేసిందీ బాబూ. ఆ తెలివి నీకు ముందరే ఉంటే, నీ బ్రతుకిలా చెడిపోదు గదయ్యా. అసలు భర్త భార్యకోసం, భార్య భర్తకోసం బ్రతకటం నేర్చుకోవాలి బాబూ. అది లేకనే ఇలా జైళ్ళు నిండుతున్నాయి. అంతా మనిషి తనకు తాను చేతులారా చేసుకునేదే బాబూ. ఆ భగవంతుణ్ణి కూడా ఏమీ అనలేము' అని నిట్టూర్చాడు కోటయ్య. ఉజ్వల అంతర్యం చెప్పటం అతని కర్థమైనట్టుంది. 'డబ్బు మనిషి' అని గొణుక్కున్నాడు.

'తాతా! అదే రోజు మనసు ఏదో చేసారిపోయింది. నే నెందుకు ఈ భ్రమలో పడ్డాను. మనసుని అదుపులో చేసుకుని, బ్రతుకు నిలా ఎందుకు పాడు చేసుకున్నానని చాలా పశ్చాత్తాపం పడ్డాను. వెంటనే ఇంటికి రాలేక పోయాను. ఎంతోసేపు సముద్రపు ఒడ్డున గడిపాను. చచ్చిపోవాలని కూడా అనిపించింది. కానీ, సౌజన్యను తలచి ఇంటికి వచ్చాను. కానీ, నే నాశించింది నాకు దక్కలేదు. ఇంటికి రాగానే సౌజన్య నాతో ఆ రకంగా ఘర్షణ పడింది. ఆ రోజే ఆ ఘర్షణ ఫలితమే, ఏదో ఒళ్ళు తెలియని ఆవేశంలో ఆమె మెడ పట్టుకుని నొక్కేశాను తాతా. సౌజన్యను చంపేశాను తాతా! బాగుపడ దలచుకుంటే, ఆలస్యం చేయకూడదు. తెగేదాకా లాగేశాను. తెగిపోయిన తర్వాత విడుస్తున్నాను. ఈ ఆలోచనే జన్మ నన్ను నిలదీసిన నాడే వచ్చి ఉంటే ఇలా నా బ్రతుకు చెడేది కాదేమో. ఎంత మంచి నిర్ణయమైనా, దానికి వేళ మించకుండా ఉండాలని ఇప్పుడే అర్థమవుతూ ఉంది. ఏం చేయను తాతా? నా సౌజన్యకు నామీద దయ ఉంటుందా? నా భార్య అవుతుందా? నా పాపానికి నిష్కృతి ఉండదా తాతా?' దీనంగా రోదించాడు హరిశ్చంద్ర.

కోటయ్య హరిశ్చంద్రని పట్టించుకోవడం లేదు. కళ్ళు మూసుకుని, ధ్యాన ధ్యానంలో ఉన్నవాడి లాగా ఉండిపోయాడు.

పూర్తిగా విని పాడైనా, దాన్ని మరలా బాగు చేసలేమనే తత్వాన్ని అతను కళ్ళు మూసుకుని గ్రహించాడు.

'ఒక పండు కుళ్ళితే దాన్ని చెత్త కుండీలో పడేస్తాము. ఒక పువ్వు వాడితే దాన్ని విసిరేస్తాము. మానవుల కవి నిరర్థకా లౌతాయి. లెక్క చేయరు. తిరిగి చూడరు. అలాగే, ఒక బ్రతుకు చెడితే, అది బాగుపడదు. కానీ, బ్రతుకు చెడకుండా చూసుకోవడం మానవుని పని. ఆ మానవుడు దాన్ని నిర్లక్ష్యత పరిచిన నాడు ఆ బ్రతుకు అన్ని పట్టి పూసేస్తుంది. అతని కింకేమీ మిగల కుండా చేసేస్తుంది. అతన్ని దుఃఖసాగరంలో ముంచేస్తుంది. అప్పుడు పూపిరాడక తల మునకలు వేసే మనిషి ముందే మేలుకుంటే ఎంత ధన్యుడు! ఈ లోకంలో అందరూ అందుకే ధన్యులు కాలేక పోతున్నారు.'

మెల్లగా కళ్ళు తెరిచిన ఖైదీ కోటయ్య హరిశ్చంద్రకు తత్వజ్ఞానం బోధించాడు. ✻